ప్రజాశక్తి
గురువారం 22 డిసెంబరు 2022 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

బహుమతుల పంపిణీలో మంత్రి రోజా, శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి తదితరులు



మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యం

జగనన్న క్రీడా సంబరాల ప్రైజ్ మనీ పంపిణీలో మంత్రి రోజా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం కోసం, గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం గుర్తించి వారిని జాతీయ స్థాయిలో ఆడించడమే లక్ష్యంగా జగనన్న క్రీడా సంబరాలతో పాటు వివిధ రకాల టోర్నమెంట్లు నిర్వహించామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖల మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బుధవారం జరిగిన ప్రైజ్ మనీ పంపిణీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి రోజాతో కలిసి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ 'స్పోర్ట్స్ ఫర్ ఆల్ హెల్త్ ఫర్ ఆల్' కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ విజేతలకు రూ.50 లక్షల విలువైన బహుమతులు అందజేయడం ఎంతో సంతోషాన్నిస్తోందని తెలిపారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యం పెంపునకు శాప్ ఎప్పుడూ అండదండలు అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ జి.వాణి మోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు, శాప్ డైరెక్టర్లు, క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

నేలపైనే మహిళ ప్రసవం

- వైద్య సిబ్బంది నిర్లక్ష్యం
- సంఘటనపై ఆరా తీసిన డిఎంఇ, సబ్ కలెక్టర్
- విచారించి నివేదిక ఇవ్వాలని సూపరింటెండెంట్‌కు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నగరంలోని పాత ప్రభుత్వాస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ గర్భిణి నేలపైనే ప్రసవించిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. కండ్రికకు చెందిన ఆలమూరి అరుణ 8 నెలల గర్భిణి. ఇంటి వద్ద పురిటినొప్పులు రావడంతో వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు ఆటోలో రాత్రి 9.40 గంటలకు పాత ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. వెంటనే స్ట్రెక్చర్ తీసుకురావాలని ఆస్పత్రి సెక్యూరిటీని కోరారు. అయితే సిబ్బంది వెంటనే స్రెక్చర్ తేలేకపోవడంతో నొప్పులు అధికమై అక్కడే ప్రసవించింది. దీంతో బిడ్డ నేలపై పడింది. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే గర్భిణి నేలపై ప్రసవించిందని బాధితురాలి కుటుంబ సభ్యులు అక్కడి సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. నేలపై ప్రసవం విషయం ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందికి తెలియడంతో వెంటనే తల్లీబిడ్డను లోనికి తీసుకెళ్లి చికిత్స అందించారు. బిడ్డను ఎస్ఎన్‌సియుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తల్లికి లేబర్ హైరిస్కు రూమ్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. నెలలు తక్కువ కారణంగా పుట్టిన శిశువు 1.4 కిలోలే ఉందని, దీంతో ఎస్ఎన్‌సియులో ఉంచి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

డిఎంఇ, సబ్ కలెక్టర్ ఆరా

గర్భిణి నేలపై ప్రసవించిన విషయాన్ని తెలుసుకున్న డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వినోద్ కుమార్, సబ్ కలెక్టర్ పూనూర్ అజయ్ ఆస్పత్రికి వచ్చారు. వైద్య సిబ్బందిని వివరాలను అడిగి తెలుసు కున్నారు. సెక్యూ రిటీ సిబ్బంది వద్ద మంగ ళవారం రాత్రి ఏం జరిగిందనే దానిపై ఆరా తీశారు. ఈ ఘటనపై విచారణ కమిటీ వేసి రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కోరారు.



ఆస్పత్రిలో బేబికి చికిత్స అందిస్తున్న వైద్యులు

ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం లేదు : డాక్టర్ హిమబిందు

పురిటి నొప్పులతో బాధపుతున్న మహిళకు చికిత్స అందించడంలో ఆస్పత్రి సిబ్బంది నిర్ల్యక్ష్యం లేదని వైద్యులు తెలిపారు. మహిళ ఆటో నుండి దిగే సమయంలోనే ప్రసవం అయ్యిందని, వెంటనే సిబ్బంది స్పందించి వైద్య సేవలు అందించారని అన్నారు. నెలలు నిండకుండా ప్రసవం నొప్పులు రావం వల్ల, బేబీ బరువు తక్కువ ఉండటం వల్ల ఆకస్మిక ప్రసవం అయ్యే అవకావం ఉందని గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందు తెలిపారు. ఈవిషయంలో సిబ్బంది నిర్లక్ష్యం లేదన్నారు.





విజయవాడలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎ విష్ణు, కౌతవరంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.రంజిత్ బాషా, చిత్రంలో జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా

ఎన్‌టిఆర్, కష్ణాజిల్లాల్లో 30,985 ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ, గుడ్లవల్లేరు : విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ట్యాబ్‌ల పంపిణీ చేపట్టిందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సత్యనారాయణపురం ఎకెటిపిఎం ఉన్నత పాఠశాల, కష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరంలోని

(మిగతా 6లో)



వార్త 6 పేజీలో

ప్రజాశక్తి మోపిదేవి విలేకరి పాంచజన్యకు పలువురు నివాళి

పాంచజన్య భౌతికకాయంపై పూలమాల వేస్తున్న ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, పక్కన ఎడిషన్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్



జగనన్న స్థలాలెక్కడ!

నైనవరం, నిడమానూరు లబ్ధిదారుల ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : లక్షలాది మంది పేదలకు నివేశన స్థలాలు ఇచ్చామని ప్రభుత్వం గొప్పలు చెబుతుండగా, పట్టాదారులకు నేటికీ స్థలాలు చూపించని పరిస్థితి విజయవాడ రూరల్ మండలంలో నెలకొంది. మండలంలోని పాతపాడులో నైనవరంనకు చెందిన 286 మందికి స్థలాలు చూపడంలో అధికారులు విఫలమయ్యారు. మండలంలోని ఏడు గ్రామాలకు నున్నలో, మరో రెండు గ్రామాలకు పాతపాడు గుబ్బలగట్టు ప్రాంతంలో నివేశనా స్థలాలను పంపిణీ చేశారు. పాతపాడులో 330 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయగా, వారిలో ఇప్పటికీ 111 మందికి ఆ స్థలాలు ఎక్కడున్నాయో చూపలేదు. నిడమానూరుకు చెందిన 245 మందికి నున్న లేఅవుట్లో నివేశనా స్థలాలను పంపిణీ చేశారు. వారిలో కూడా 63 మందికి స్థలాలను చూపించాల్సి ఉంది. ఏడాదిన్నరగా లబ్ధిదారులు పట్టాలు పట్టుకుని అధికారుల చుట్టూ తిరుగుతున్నా, స్థలాలు చూపించలేని పరిస్థితి నెలకొంది. పేదలకు నివేశనా స్థలాల కోసం పాతపాడులో సేకరించిన గుబ్బలగట్టు ప్రాంతానికి తాము వెళ్లలేమిన, తమ గ్రామం లోనే స్థలాలు ఇవ్వాలని నైనవరం గ్రామవాసులు కోరుతున్నారు. గ్రామంలో అనువైన స్థలం ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు స్థలాలు చూపాలని కోరుతున్నారు.

5కె రన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ: క్రిస్మస్ పండగ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ



ఎన్టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందిగామ తహశీల్దార్ నరసింహారావు చేతుల మీదుగా 5కె రన్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన చందర్లపాడు బైపాస్ నుంచి 5కె రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అండర్ 19 వయస్సు గల వారు ఆధార్ కార్డు ఏజ్ ప్రూఫ్‌తో ఉదయం ఐదు గంటలకే వచ్చి 5కె రన్ మారథాన్‌లో పాల్గొనాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు 9676148784, 9110395646 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5కె రన్ ఆర్గనైజర్ జక్కులూరి.రవి, జిల్లా కమిటీ సభ్యులు లాల్ సలాం, జీవన్, ఆరీఫ్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-వత్సవాయి: కెవిపిఎస్, ఏపీ డీకేఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మక్కపేట ఎస్సీ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కత్తి ఇస్సాకు అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్ మాట్లాడుతూ ప్రజలు సోదరభావంతో ఉండాలన్నారు. ఇలాంటి పండుగలను మత, కుల, ప్రాంతాలకు అతీతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకటరత్నం, ఏసుపోగు పద్మ, కత్తి కుపమ్మ, గుడేటి మరియమ్మ, జి కనకరత్నం కత్తి ప్రభాకర్, ఏసుపోగు ప్రభుదాసు, కె.వీరబాబు, జి కనక నారాయణ పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌కు స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: 2021 22కు గాను ఇంధన పొదుపు పాటించినందుకు స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్స్ 2002కు




సంబంధించిన రజత పతకమును డాక్టర్ యన్‌టిటిపియస్ సాధించింది. ఈ అవార్డును స్పెషల్ చీఫ్ ఎనర్జీ సెక్రటరీ కె విజయనంద్ చేతుల మీదుగా డాక్టర్ యన్‌టిటిపియస్ చీఫ్ ఇంజనీర్ పి అశోక్‌కుమార్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ వారి ఆధ్వర్యంలో విజయవాడ హోటల్ వివంటలో స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్స్ 2022 ప్రదానం చేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సిఇఓ ఎపిఎస్ఇసియమ్ ఏ చంద్రశేఖర్‌రెడ్డి, జెయమ్ డి విజిలెన్స్ ఎపి ట్రాన్స్‌కో బి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యన్‌టిటిపియస్ సంస్థ నుంచి కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్‌వియస్ నారాయణ, కె సురేష్‌బాబు, ఎనర్జీ మేనేజర్ భూక్యాహరి ప్రశంసాపత్రమును అందుకున్నారు.

స్మైల్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆసుపత్రులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని ప్రభుత్వవిప్ సామినేని



ఉదయభాను గారు అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్మైల్ హాస్పిటల్ ను బుధవారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ రోజురోజుకు విస్తరిస్తున్న జగ్గయ్యపేట పట్టణంలో నూతనంగా మరొక హాస్పటల్ ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. నేడు జగ్గయ్యపేటలో అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మునిసిపల్ స్కూల్స్‌లోని 4227 మంది 8వ తరగతి విద్యార్థులకు పశ్చిమ నియోజకవర్గంలోని గాంధీజీ మున్సిపల్ స్కూల్, సెంట్రల్ నియోజకవర్గంలోని సత్యనారాయణపురం ఎకెటిపిఎంసి హైస్కూల్, తూర్పు నియోజకవర్గంలో కృష్ణలంక ఎపిఎస్ఆర్ఎంసి హై స్కూల్‌లోని 8వ తరగతి విద్యార్థులకు మొత్తం 524 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల నరసకుమారి, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, జోనల్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిచంద్, ప్రధానోపాధ్యాయులు రమేష్, సిఎంఒ వెంకటేశ్వర్రావుకృష్ణలంక ఎపిఎస్ఆర్ఎంసి స్కూల్‌లోని 8వ తరగతి విద్యార్థులకు 70 ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అందజేశారు. ముందుగా స్థానిక రింగ్ సెంటర్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సంబరాల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక బాలుర హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, సర్పంచులు వేల్పుల పద్మకుమారి, భూక్య రాజా, నాయకులు కాటేపల్లి రవి, దువ్వల రామకృష్ణ, విజయ్, గుత్తా శంకర్రావు, హై స్కూల్ హెచ్ఎం మాధవీలత పాల్గొన్నారు.

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రతి విద్యార్థి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ మ్యాథమెటిక్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా కెబిఎన్ కళాశాలలో మ్యాథమెటిక్స్ అండ్ స్టాటటిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే మాతోఫిలియా- 2022 (గణిత అష్టావధానం)ను కలెక్టర్ డిల్లీరావు, సమాచార హక్కు చట్టం కమిషనర్ యు.హరిప్రసాద్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణితం అంటే భయపడకూడదని గణితంలోని ప్రాథమిక అంశాలపై అవగాహన ఉంటే ఎటువంటి సిద్ధాంతాలైనా సునాయాసంగా చేయవచ్చునన్నారు. హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గణితంపై పట్టు సాధించటం ద్వారా అనేక శాస్త్రాలపై అవగాహన పెంచుకోవచ్చని వివరించారు. తొలుత కళాశాలలో గణితంపై



మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో ఏర్పాటు చేసిన మాథ్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు టి.షేషయ్య, కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఎం.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. డాక్టర్ కప్పగంతు రామకష్ణ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-వీరులపాడు: తానా ఆధ్వర్యంలో గోకరాజుపల్లిలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తానా అపలాచియన్ రీజియన్ సమన్వయకర్త నాగ పంచుమర్తి తెలిపారు. ఈ శిబిరంలో కేన్సర్ స్క్రీనింగ్, దంత, నేత్ర పరీక్షలు, జనరల్ మెడిసిన్, గుండె, ప్రసూతి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో లిగ్రేస్ కేన్సర్ ఫౌండేషన్, కెసిపి రోటరీ కంటి ఆసుపత్రి, సెంటిని ఆసుపత్రి, స్వర్ణ ఆసుపత్రి వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరో రోజుకు దీక్ష

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల మార్పును వ్యతిరేకిస్తూ చేపట్టిన దీక్ష కొనసాగుతోంది. ఆరో



రోజు బుధవారం దీక్షలో గ్రామానికి చెందిన మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వట్టికొండ సుజాత, మహిళా నాయకురాలు కోడూరు నాగమణి, వాసిరెడ్డి కోమలి, పాటిబండ్ల విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ వాసిరెడ్డి మాధవి, వాసిరెడ్డి సుశీల, వాసిరెడ్డి రాధాకుమారి, దామాల చెన్నమ్మ కూర్చున్నారు. మండలం మార్పును తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఒట్టికొండ చంద్రమోహన్, వట్టికొండ పార్థసారథి, ఒట్టికొండ రమేష్, కోడూరు పిచ్చేశ్వరరావు దీక్షకు సంఘీభావం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికులకు గాయాలు

ప్రజాశక్తి-విజయవాడ: కనకదుర్గ గుడి సమీపంలో పారిశుధ్య పనిలో ఉన్న విఎంసి మహిళా కార్మికులు పి.సుజాత, ఇ.లక్ష్మీనారాయణమ్మలను మంగళవారం అర్ధరాత్రి ఒక ప్రైవేట్ వాహనం గుద్దడంతో తీవ్రంగా గాయపడ్డారు. లక్ష్మీనారాయణమ్మకు కాలు విరగగా, సుజాతకు చేయి గూడ జారింది. గాయపడ్డ కార్మికులు స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కార్మికులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు, సిఐటియు నేతలు కె.దుర్గారావు, ఇవి.నారాయణ, వై.సుబ్బారావు, సాంబులు ఆసుపత్రిలో పరామర్శించారు. నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళిని కలిసి



కార్మికులను పరామర్శిస్తున్న బాబూరావు, సత్యబాబు

మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని, కుటుంబాలను ఆదుకోవాలని నాయకులు కోరారు. ఇఎస్ఐ అధికారులతోనూ మాట్లాడి తగు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రమాదాల్లో మరణించిన, గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి నిర్దిష్టమైన విధానం రూపొందించాలని కోరారు. ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడంతో పాటు నగరపాలక సంస్థ నిధులను కేటాయించాలని కోరారు. రాత్రి వేళల్లో పని చేస్తున్న కార్మికులకు తగిన భద్రత కల్పించాలని అన్నారు. ప్రమాదాల నివారణకు, కార్మికుల రక్షణకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో నగరపాలక సంస్థ కార్పొరేటర్ల, అధికారుల స్పందన తగిన రీతిలో ఉండటంలేదని విమర్శించారు. నగరపాలక సంస్థ పారిశుధ్య విధుల్లో ఉన్న కార్మికులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ డ్రైనేజీ పనుల్లో మాన్ హోల్స్‌లో దించటంతో కొందరు కార్మికులు మృతిచెందినా, వారి కుటుంబాలను విఎంసి ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. పార్కు పనుల్లో సైతం చెట్లపై నుండి పడి తీవ్ర గాయాలకు గురైన వారు ఉన్నారన్నారు. పారిశుధ్య కార్మికులకు తగు రక్షణ ఏర్పాట్లు చేయాలని, భద్రత చూడటానికి అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు.



కాశీబుగ్గ కమిషనర్‌పై చర్యలు కోరుతూ నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలోని పలాస కాశీబుగ్గ మునిసిపల్ కమిషనర్ రాజగోపాల్ వేధింపుల కారణంగా అక్కడ పనిచేయుచున్న శానిటరీ ఇన్స్పెక్టర్ శివలక్ష్మి ఆత్మహత్యయత్నానికి గురైన కారణంగా ఆమెకు మద్దతుగా విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న హెల్త్ అసిస్టెంట్స్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. శానిటరీ ఇనిస్పెక్టర్‌ను వేధింపులకు గురిచేసిన పలాస కాశీబుగ్గ మునిసిపల్ కమిషనర్‌పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఆందోళనను వివిధ దశల్లోఉధృతంచేస్తామని శానిటరీ ఇనిస్పెక్టర్లు హెచ్చరించారు. శానిటరీ ఇనిస్పెక్టర్లపై అధికారుల వేధింపులు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా మునిసిపల్‌శాఖ డిఎంఎ సమగ్ర విచారణ జరిపించి, సదరు కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని నిరసన కారులు డిమాండ్ చేశారు.

గోపాలరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు గ్రామానికి చెందిన పూల గోపాలరావు (68) బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతికి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ సంతాపం తెలిపారు. వైసిపి మండల నాయకులు కోటేరు ముత్తారెడ్డి, ఆవుల రమేష్‌బాబు, టిడిపి నాయకులు కాపా రాంబాబు, సిపిఎం నాయకులు మంగళపూడి సుందర్రావు, లాల్ మహమ్మద్ గౌస్, ఎంపీటీసీ షేక్ నాగుల్‌మీరా, గ్రామ సర్పంచి కోటి రాము తదితరులు గోపాలరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టిడిపి ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వైసిపి, టిడిపి నేతల గొడవల్లో భాగంగా పోలీసులు ఇరుపార్టీల వారిపై కేసులు పెట్టారు. మున్సిపాలిటీ కమిషనర్ శ్రీధర్‌పై అసభ్యకరంగా మాట్లాడిన మాటలకి చుట్టుకుదురు శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అదే విధంగా కరిమికొండ శ్రీలక్ష్మీపై కమిషనర్ దురుసుగా మాట్లాడి అసభ్యకరంగా మాట్లాడారంటూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయమంటూ పోలీసులు చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసుస్టేషన్ బయట టిడిపి నేతలు ఆందోళనకు దిగారు. మహిళ కౌన్సిలర్ ఇచ్చిన ఫిర్యాదుకు విలువ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చుట్టుకుదురు వాసు, ధరణికోట విజయలక్ష్మీ నారాయణ, రావి ఫణి, సైదులు పాల్గొన్నారు.

150 మందికి చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక ఆర్‌సిఎం చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ రాజేంద్రప్రసాద్ మరియన్నలు దివ్య పూజా బలి నిర్వహించి, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆశ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు చీరలు అందజేశారు. గంపలగూడెం విచారణ పరిధిలో గల గ్రామాల్లో క్రిస్మస్ పండుగ దినాలను పరిష్కరించుకొని 150 మందికి చీరలు అందజేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ బుర్రి మోహన్‌రావు తెలిపారు.

కబ్జాకు గురైన భూమిని పరిశీలించిన ఆర్‌డిఒ కిషోర్

అవనిగడ్డ : మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో జల వనరుల శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారనే ఫిర్యాదుపై బుధవారం బందరు ఆర్డీవో కిషోర్ అవనిగడ్డ తహశీల్దార్ శివ రామకృష్ణతో కలిసి భూమిని పరిశీలించారు.


పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

డి.విజయసాగర్‌బాబు మరో ఇద్దరు కలిసి ఆయకట్టు పరిధిలోని 44 సెంట్ల భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారని స్పందనలో ఫిర్యాదు అందింది. తహశీల్దార్‌తో కలిసి ఆర్‌డిఒ ఆక్రమిత స్థలాన్ని గుర్తించారు. దీనితో ఆర్డీవో డ్రైనేజీ ఏఈకి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేయాలని ఆర్డీవో సిఫారసు చేసినట్టుగా తహశీల్దార్ శివరామకష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మండల కేశవి పాల్గొన్నారు

థాంక్యూ సిఎం సార్

మచిలీపట్నం అర్బన్ : అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పోషకాలతో కూడిన ఆహారం పిల్లలకు అందిస్తున్నందుకు థాంక్యూ సిఎం సార్ అంటూ కతజ్ఞతలు తెలిపారు. స్థానిక సర్కార్ తోట అంగన్వాడి కేంద్రంలో సి ఎం పుట్టినరోజు పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో 19, 20, 21 డివిజన్లకు చెందిన సుమారు 70 నుంచి 100 మంది చిన్న పిల్లలు ప్రైమరీ క్లాసులకు హాజరు అవుతారు. మెనూ ప్రకారం గుడ్డు, పోషకాలతో కూడిన ఇతర ఆహార పదార్థాలు పిల్లలకు సక్రమంగా అందుతున్నాయి. టీచర్లు, ఆయాలు, రాజనాల వరలక్ష్మి, ఉయ్యూరు సుజాత, తుమ్మల పద్మ, బత్తిన పావని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాలక మండలి ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ది ఉయ్యూరు ఏపీసీపీడీసీఎల్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (305) నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక సొసైటీ నూతన కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బొర్రా శ్రీనివాసరావు, పాలిక శ్రీను, సెక్రటరీగా ఎస్.రాఘవేంద్రరావుతో పాటు డైరెక్టర్లుగా కడలి సత్యనారాయణ, జీవీఎస్ కుమార్, దారం నాగరాజు, పరసాగోవర్ధన ప్రసాద్, మేడేపల్లి నాగేశ్వరరావు, సంగాల సురేంద్రబాబు ఎన్నికయ్యారు. పి.రామచంద్రరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు పడమట వీరకుమార్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

తుమ్మల కుటుంబానికి అర్జునుడు పరామర్శ

గన్నవరం : ఉంగుటూరు మండలం మధిరపాడు గ్రామం సర్పంచ్ తుమ్మల రామారావు కుమారుడు తుమ్మల లోకేశ్వరరావు (టిడిపి గ్రామ మాజీ అధ్యక్షుడు) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల సూర్యం, గ్రామ సర్పంచ్ తుమ్మల రామారావు, తుమ్మల భగవాన్, తుమ్మల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలపాటి ఆశీర్వాదానికి డాక్టరేట్

గుడివాడ : గుడివాడ ప్రజలకు విశేష సేవలు అందించిన ఉప్పలపాటి ఆశీర్వాదంకు గౌరవ డాక్టరేట్‌ను బీజలల్ ఎపిస్కోపల్ డయాసిస్ బిషప్ దేవరపల్లి ఏలిషారాజు బుధవారం అందజేశారు. ఉప్పలపాటి ఆశీర్వాదం గుడివాడ పట్టణంలో పాస్టర్లు, వృద్ధులకు, చర్చి నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిచినందుకు గౌరవ డాక్టరేట్ అందించడం అభినందనీయమని పలువురు పాస్టర్లు అభినందిచారు.


గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కోరారు. గృహ నిర్మాణ ప్రగతిపై మండల అధికారులతో


మాట్లాడుతున్న కలెక్టర్

బుధవారం ఏర్పాటుచేసిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మండలం, లేఅవుట్లు, గృహ నిర్మాణ అధికారుల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 82 వేల గృహాలు రిజిస్ట్రేషన్ కాగా, 7,500 నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మరో 15 వేలు బేస్మెంట్ లెవెల్, ఆపై స్థాయికి చేరుకున్నాయన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సాధించిన గృహ నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అప్రమత్తం చేసి గృహ నిర్మాణ ప్రగతి సాధించాలన్నారు. మెరక పనులు, అప్రోచ్ రోడ్లు పూర్తిచేసి గృహాల నిర్మాణానికి సిద్ధం చేసిన లేఅట్లలో కూడా గహనిర్మాణ ప్రగతి సాధించకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మచిలీపట్నం, ఉయ్యూరు అర్బన్ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయన్నారు. ఆప్షన్-3 గృహాలు త్వరగా నిర్మించటానికి లబ్ధిదారులతో టయప్ కావాలన్నారు. గృహ నిర్మాణం మొదలు పెట్టిన లబ్దిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. గ్రౌండింగ్ కాని పనులకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. డ్వామా పీడీ, పీడీ హౌసింగ్ ఇన్చార్జి జి.వి.సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఎస్ఇ వీరాస్వామి, డిఎల్ఒ సుబ్బారావు, సీపీఓ వై.శ్రీలత, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణరాజు, మండల తహశీల్దార్లు, మండల ఎంపీడీఓలు, హౌసింగ్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ మండలాధికారులు వీసీలో పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న బచ్చుల అర్జునుడు

జగన్ ఓడితేనే రాష్ట్రానికి మనుగడ : అర్జునుడు

ప్రజాశక్తి-గన్నవరం

సిఎం జగన్ ఓడిపోతేనే రాష్ట్రానికి మనుగడ ఉంటుందని టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. గన్నవరం మండలంలోని బి.బి గూడెంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రానం హరిబాబు నాయుడు మాట్లాడారు. మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొర్రా శ్రీనివాసరావు గుజ్జర్లపూడి వెంకటేశ్వరరావు,, క్లస్టర్ జూపల్లి సురేష్, యూనిట్ ఇంచార్జ్ సూర్యప్రకాష్ కంచర్ల, అక్కి శ్రీనివాసరావు, మండవ లక్ష్మి ,బుసే సరిత, చిక్కవరపు నాగమణి, మాచినేని రాధిక, మండవ అన్వేష్, షేక్ అబుల్యాజ్, కంచర్ల కష్ణ, వీరవల్లి నాగరాజు, కంచర్ల ఉపేంద్ర ,మాచినేని మల్లికార్జునరావు, సుధీర్, తోటకూర రమేష్, జాస్తి శేషు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం ఇందుపల్లి, చాగంటిపాడులో ఆయా గ్రామాల టిడిపి కమిటీల ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' బుధవారం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు చిరుమామిళ్ళ సూర్యం, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జాస్తి శేషు, ఐటిడిపి మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి కంచర్ల సూర్య ప్రకాష్ , సోమిశెట్టి నాగమల్లేశ్వరరావు, బెనర్జీ, యోహాన్, గొర్రెపర్తి గంగాధర్, గొర్రె పత్తి చంటి, జంప నాగమల్లేశ్వరరావు, వీర్ల శ్రీనివాసరావు, నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెరచాటున చెత్త...దుర్గంధం ఆగునా?

ప్రజాశక్తి-గన్నవరం

ఎంతమంది అధికారులు చెప్పినా గన్నవరం పంచాయతీ తీరు మారని పరిస్థితి నెలకొంది. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే కార్యక్రమం ఉండటంతో గ్రీన్ మ్యాట్ కట్టి చెత్త కనపడకుండా పంచాయతీ అధికారులు కవర్ చేశారు. చెత్తకు అడ్డంగా గ్రీన్ మ్యాట్ కట్టి చెత్తను మాత్రం కవర్ చేయగలిగారు. కానీ వచ్చే దుర్వాసన మాత్రం రోడ్డు పక్కన వెళ్లే వారు భరించలేక ముక్కు మూసుకోక తప్పలేదు. గన్నవరం -నూజివీడు ప్రధాన రహదారి కావడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు చాలా ఇబ్బందికి గురౌతున్నారు. ఓ పక్కన గ్రామంలో విషజ్వరాలతో పలువురు బాధపడుతున్నారు. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. తెర చాటున చెత్త మాత్రం షరా మాములే అన్నట్లుగా ఉంది. సాక్షాత్తు జేసీ ఇక్కడ చెత్త వేయొద్దనీ చెప్పినా పంచాయతీ పాలకులు, అధికారులు ఆగిరిపల్లి వెళ్లే రహదారిపైనే వేయిస్తున్నారు. మరో పక్క దోమల విజంభణ అపరిశుభ్రతతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.


చెత్త కనిపించకుండా రోడ్డుకు ఇరువైపులా పరదాలు కట్టిన వైనం

వంట ఏజెన్సీ నిర్వాహకురాలు, స్వీపర్ తొలగింపుపై విచారణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని పెనమకూరు దక్షిణ దళితవాడ ప్రాథమిక పాఠశాలలో మిడ్ డే మీల్స్ ఏజెన్సీ నిర్వాహకురాలు, శానిటరీ వర్కర్‌ను ఒకేసారి విధుల నుంచి తొలగించి వేరే వారిని నియమించటంపై వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. నెలకొన్న వివాదంపై డీఈఓ ఆదేశాల మేరకు సీఎంఎంఎస్ ఏడి అజీజ్, ఎంఈఓ జి.వెంకటేశ్వరరావు తో కలిసి బుధవారం విచారణకు వచ్చారు. విచారణకు వచ్చిన అజీజ్ సంగతి స్థానికుల ద్వారా తెలుసుకున్న మీడియా ప్రతినిధులు పాఠశాలకు చేరుకొని అజీజ్ ను వివరణ అడగగా తాను వేరే పని మీద వచ్చానని ఈ వివాదం గురించి తనను ఏమీ అడగవద్దు అని తన పేరు చెప్పడానికి కూడా నిరాకరించారు. హెచ్ఎం డిఎన్ శ్రీలక్ష్మి ద్వారా జరిగిన విషయాలను కాగితాల రూపంలో సేకరించినట్లు సమాచారం. విచారణ సమయంలో బాధితులను పిలవకుండా ఏకపక్షంగా విచారణ చేశారని బాధితులు మీడియా ప్రతినిధుల ముందు వాపోయారు. అన్యాయంగా ఏ కారణం లేకుండా తమను తొలగించిన తీరును వినతిపత్ర రూపంలో బాధితులు అజీజ్ కు అందించినప్పటికీ తాను తీసుకోవడానికి నిరాకరించారని తమతో ఏమీ మాట్లాడలేదని బాధితులు చెప్పారు. కేవలం ఒక్క గ్యాస్ సిలిండర్ గురించి మాట్లాడారని గ్యాస్ సిలిండర్ ఇక్కడ లేకుండా మీ ఇంటికి ఎందుకు తీసుకెళ్లారు అని అడిగారని మాత్రమే చెప్పారు. హెచ్ఎం డిఎన్ శ్రీలక్ష్మిని వివరణ అడగగా ఉన్నతాధికారులు ఎందుకొచ్చారో తనకు ఏమీ తెలియదని వారి పేర్లు కూడా నాకు తెలియదని కేవలం జరిగిన సంఘటనను లెటర్ రూపంలో రాసి అధికారులకు ఇచ్చానని తెలిపారు



'కృష్ణా మిల్క్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

అంకిత భావంతో రైతులకు రైతు కుటుంబాలకు విశేష సేవలు అందిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అభినందనీయులని తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు అన్నారు. తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, కృష్ణా మిల్క్ యూనియన్, ఉయ్యూరు రోటరీ క్లబ్ సహకారంతో బుధవారం హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అంజయ్య చౌదరి మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమాన్ని ఈనెల 2 నుండి జనవరి 7 2023 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తిది వీరవల్లి గ్రామం కావటంతో మరింత బాధ్యత తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ 1,50,000 పాడి రైతు కుటుంబాల సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని వారి వారి కుటుంబాలకు వినూత్న సేవలందించాలని ఆశయంతో తానా ఫౌండేషన్, ఉయ్యూరు రోటరీ క్లబ్ (కె సిపి) తో కలిసి హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని పాడి ఉత్పత్తిదారులకు వారి కుటుంబాలకు మేఘ కంటి పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి మాట్లాడారు. తానా చైతన్య స్రవంతిలో భాగంగా రైతులకు చాప్ కట్టర్స్, స్ప్రేయర్లు అందించారు. అలాగే 555 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో 127 మందికి కంటి ఆపరేషన్లకు అర్హులయ్యారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, చైతన్య స్రవంతి సమన్వయకర్త సునీల్ పంత్ర, ప్రాజెక్టు కోఆర్డినేటర్ పురుషోత్తమ చౌదరి గుడే,వెనిగండ్ల ఫౌండేషన్ చైర్మన్ వెనిగండ్ల రాము, హనుమాన్ జంక్షన్ క్లస్టర్ మేనేజర్ వీరమాచినేని సంపత్ కుమార్, ఉయ్యూరు రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ డాక్టర్ జి. వాసవి, శివశంకర్ రావు, ప్రభావతి, సుజాత, రాధా, వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆంజనేయులు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రం లో హెచ్ ఐ వి బాధిత కుటుంబాలకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ పౌష్టికాహారమే మన ఆరోగ్యము అని అన్నారు. అటువంటి పౌష్టికాహారము మనము తీసుకుంటే మన ఆరోగ్యము పెంపొందించి, అనారోగ్యపాలుకాకుండా మనల్ని శక్తివంతముగా ఉంచి జీవనపరిమాణము మెరుగవుతుందన్నారు. ఫాదర్ సంజయ్, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ జి అనూష, కౌన్సిలర్ సిహెచ్ ప్రసన్నకుమారి, జోనల్ కోఆర్డినేటర్స్ డి శ్రీవల్లి, ఎఫ్ మమతా, జె వాణి పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎం.జి.రోడ్డులోని పివిపి మాల్ పైఅంతస్తు నుండి యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. మృతుడు మాల్‌లోని బార్బిక్యూ రెస్టారెంట్‌లో పనిచేసే కె.దాస్‌గా గుర్తించారు. మాల్‌లోని బార్బిక్యూ రెస్టారెంట్‌లో పనిచేసే ఒరిస్సాకు చెందిన సిబ్బంది వారిలో వారికి రాత్రి 8 గంటల సమయంలో వివాదం జరిగింది. దీనితో రెస్టారెంట్ యజమాని సర్ధిచెప్పాడు. తరువాత మరలా రాత్రి 11 గంటల సమయంలో వివాదం జరిగింది. దీనితో రెస్టారెంట్‌లో పనిచేసే దాస్ మాల్ ఐదవ అంతస్తు నుండి దూకాడు. దూకిన వెంటనే మరణించినట్లు స్థానికులు తెలియచేశారు. మాచవరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొడవ ఎందుకు జరిగిందనే దానిపై పోలీసులు విచారిస్తున్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి రోజా

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

సహకార భవనం ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: ప్రాథమిక సహకార సంఘాలు రైతులకు పట్టుకొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల పరిధిలోని తోట చర్ల గ్రామంలో 24.65 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులకు సహకార సంఘాలు ఎంతగానో మేలు చేస్తున్నాయని అన్నారు. సన్న చిన్న కారు రైతులు సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకొని పంటలను సాగు చేసుకునేందుకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ గాంధీ, జడ్పిటిసి నాగమణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ: ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. 2023 ప్రజాశక్తి నందిగామ కేలండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక నైతిక విలువలు పాటిస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిష్పక్షపాతంగా తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివద్ధి పనులు పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజాశక్తి కేలండర్‌ను ప్రతియేటా మంచి క్వాలిటీతో ప్రచురిస్తూ ప్రజలకు చేరువవుతున్నారని, ఈ సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, నాయకులు షేక్ మస్తాన్, ప్రజాశక్తి నందిగామ డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీనివాసరావు, నందిగామ విలేకరి ఆకుల వెంకటనారాయణ, ఆవుల విజయ్, ఎపి నందిగామ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ అధ్యక్షులు వెలది సుగుణ శేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్



పశ్చిమంలో...



తూర్పు నియోజకవర్గంలో...



నందిగామలో...

జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం విజయవాడ నగరంలో వైసిపి నాయకులు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. రక్తదానం, అన్నదానం, వస్త్రదానం, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సిఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ ఆవుతు శ్రీశైలజ, కార్పొరేటర్లు సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. తూర్పు నియోజకవర్గంలో ఆ పార్టీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ వేడుకల్లో పాల్గొన్నారు. 15వ డివిజన్‌లో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. **ప్రజాశక్తి-భవానీపురం:** భవానీపురంలోని వైసిపి జిల్లా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానంలో పాల్గొన్న వైసిపి నగర యువజన విభాగం కార్యదర్శి అబ్దుల్ గనీ చిచ్చాను ఎమ్మెల్యే అభినందించారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా పాల్గొన్నారు. వైసిపి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో వించిపేట నైజాంగేటు సెంటర్‌లోని వైసిపి కార్యాలయం వద్ద పేదలకు పండ్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-మైలవరం:** కొత్తగూడెం, చంద్రుగూడెం, పుల్లూరు, వెల్వడం, చంద్రాల తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మైలవరంలో స్థానిక వైసీపీ కార్యాలయం నుండి ర్యాలీగా మార్కెట్ యార్డ్ వరకు తరలివెళ్లారు. స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి కాంప్లెక్స్, మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కేకును ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి కట్ చేశారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** స్థానిక ఉక్కుకళా వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఆయన సతీమణి విమలభాను, యువ నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ పాల్గొన్నారు. షేర్ మహమ్మద్ పేట గ్రామపంచాయతీలో వైసిపి అధ్యక్షులు దర్శనాల కమలేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ డే కేర్ సెంటర్‌లో ప్రేమవిందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి, రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జునరావు, కంచికచర్ల, పరిటాల సర్పంచ్‌లు వేల్పుల సునీత, యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, తహశీల్దార్ వి.రాజకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరుణ్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు నాయక్, పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...



తిరువూరులో...

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి గ్రంథాలయంలో మొక్కలు నాటి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి జడ్పిటిసి సుపోగు దేవమని శ్రీనివాస్, గ్రామ సర్పంచి భూక్య సీతమ్మ రాజా, మండల వైసిపి అధ్యక్షులు గాదెల రామారావు, వైస్ సర్పంచ్ చింతల వేడుగొండలు, గ్రంథాలయ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** మండల వైసీపీ అధ్యక్షుడు ఒట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, సర్పంచ్ పద్మ కుమారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు బత్తుల రామారావు, శ్రీనివాసరావు, ముళ్లపాడు గ్రామంలో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, కొనకంచి గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు, లింగగూడెం గ్రామంలో వెంకట్రామయ్య, అనిగలపాడు గ్రామంలో అధ్యక్షుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. **ప్రజాశక్తి-తిరువూరు:** ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తన కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పిటిసి యరమల రామచంద్రారెడ్డి, నగర పంచాయతీ చైర్ పర్సన్ కస్తూరి భాయి పాల్గొన్నారు.

ప్రణాళికతో పోటీ పరీక్షల్లో విజయం : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సిలబస్‌లోని అన్ని సబ్జెక్టులకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక బద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. స్థానిక లెనిన్ సెంటర్లోని బాబు జగజ్జీవన్‌రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లోని ఏపీ స్టడీ సర్కిల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో పోలీస్, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ పరీక్షలకు పోటీ పరీక్షలకు ఎంతో తేడా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పోస్టులు తక్కువగా ఉండి పోటీపడే అభ్యర్థులు ఎక్కువగా ఉంటారన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ముందుగా సిలబస్‌ను అర్థం చేసుకోవాలన్నారు. సిలబస్‌లోని ఆయా పాఠ్యాంశాలకు సంబంధించి కాన్సెప్ట్‌లను అర్థం చేసుకోవాలన్నారు. గతంలో వివిధ పోటీ పరీక్షల్లో వచ్చిన పాత ప్రశ్నపత్రాలను ఎనాలసిస్ చేసుకుని ఏ సబ్జెక్టుకు ఎన్ని మార్కులు కేటాయిస్తున్నారో గమనించి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రధాన దినపత్రికలను చదివి కరెంట్ ఆఫైర్స్‌పై పట్టు సాధించాలన్నారు. చదివిన వాటిని గుర్తు పెట్టుకొని ఒకటికి రెండు సార్లు పునశ్చరణ చేసుకోవాలన్నారు. రోజులో ఎన్ని గంటలు చదివామనేది ముఖ్యం కాదని తక్కువ సమయంలో లాజిక్‌గా చదివి అర్థం చేసుకొన్నప్పుడే పోటీ పరీక్షలో విజేతలుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.వి విజయభారతి, బీసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్ష్మిదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం. రుక్మాంగదయ్య, జిల్లా ఉపాధికల్పనా శాఖ అధికారి డాక్టర్ పివి రమేష్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ వెల్‌నెస్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్సస సంస్థ వినూత్నంగా వెల్‌నెస్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎ.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జీవిత భీమా పరిష్కారాలను మరింత స్థాయిలో విస్తరించాలనే ఉద్దేశంతోనే కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. వెల్‌నెస్ ప్రోగ్రామ్ ద్వారా రైడర్ ప్యాకేజీలు, ఆరోగ్య ప్యాకేలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని తెలిపారు. ఏఐఎ ఇన్సూరెన్స్ వినియోగదారులందరికీ వర్తించే విధంగా పథకాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు.

నేడు ఉచిత దంత పరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: 50 సంవత్సరాలు పైబడినవారందరికీ రోటరీ మిడ్‌టౌన్ సౌజన్యంతో ప్రతి గురువారం బిఆర్‌టిఎస్ రోడ్లోని స్వర స రీపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రిలోఉచిత దంత పరీక్షల సౌకర్యం కల్పిస్తున్నట్లు రోటరీ మిడ్‌టౌన్ అధ్యక్షులు మాగంటి కృష్ణప్రభు పేర్కొన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో దంతాల పట్ల తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వర సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ జి.అవినాష్, హాస్పిటల్ సిఈవో డాక్టర్ వి.వెంకట్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి.కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. వైద్యశిబిరానికి సంబంధించిన వివరాలకు 83414 43577, 95318 27999 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



పలుచోట్ల సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు జిల్లావ్యాప్తంగా పలుచోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోడూరు: స్థానిక ప్రధాన సెంటర్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక శరత్ థియేటర్‌లో సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) మాట్లాడారు. యువత అధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఎంపిపి గద్దే పుష్పరాణి, పాలేటి చంటి, వెంపటి సైమన్, అల్లం రామోహనరావు, రేమల్లి



అవనిగడ్డలో


పామర్రులో

నీలాకాంత్(పసి), జ్యోతుల సత్యవేణి పాల్గొన్నారు. **పమిడిముక్కల :** నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ కేకు కట్‌చేశారు. పమిడిముక్కల మండలంలో కూడా వేడుకలు జరిగాయి. పామర్రులో రంగా విగ్రహానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పమిడిముక్కల ఎంపీపీ కాసాని వేద సుప్రజ, సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మేరుగు లక్ష్మి, శొంఠి వెంకటేశ్వరావు, మారపాక మహేశ్వరరావు, పాతూరి చంద్రపాల్, వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, కంబపు రాంబాబు, కొడాలి రాంబాబు పాల్గొన్నారు. పమిడిముక్కల ఎంపిడిఒ కార్యాలయంలో కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మన్నె కిషోర్, కో ఆప్షన్ సభ్యులు దినాయత్ ఆలీ, కలపాల రాంబాబు, సుభాష్ చంద్రబోస్, యేనుగ వెంకటేశ్వరరావు, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, కోలవెన్ను పద్మ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** మండలంలోని ముదునూరులో పీఏసీఎస్ అధ్యక్షుడు పాలడుగు సత్యనారా యణ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పల్లపోతుశ్రీనివాసరావు కేక్ కట్‌చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు దాసే రవి, బీసీ నాయకుడు గాంధీ పాల్గొన్నారు. గండిగుంటలో పీఏసీఎస్ అధ్యక్షుడు పాలడుగు శివరామకృష్ణ, పీఏసీఎస్ నిర్వహించారు. సీఈవో షేక్ షబ్బీర్, ఆకునూరులో గారపాటి నాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ సారథి కేక్ కట్ చేశారు. చిన ఓగిరాల గ్రామంలో పిఎసిఎస్ అధ్యక్షులు యార్లగడ్డ సాయి ఆధ్వర్యంలో పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. వైసిపి నాయకులు గారపాటి నాని, ఉయ్యూరు పిఎసిఎస్ అధ్యక్షులు జంపాన స్వామి, పోరంకిలో ఏపీ టీట్కో డైరెక్టర్ చిన్నారి పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం ఎమ్మెల్యే వంశీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.ఎలిజబెత్ రాణి, విజయవాడ రూరల్ ఎంపీపీ చెన్ను ప్రసన్నలక్ష్మి, ఉంగుటూరు ఎంపీపీ వడ్లమూడి సరోజిని కేక్ కట్ చేశారు. కోనేరు సత్యప్రియ, వరి శ్రీ దేవి, చేబ్రోలు లక్ష్మి మౌనిక,నిడమర్తి సౌజన్య, కొలుసు శిరిష, గోగులముడి విజయ లక్ష్మి, గణపవరపు శాంతి, ఆరేపల్లి జేజేమ్మ, నందిపాటి పద్మ పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** తాల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు) వాలిశెట్టి రవిశంకర్, పంచాయతీ సెక్రెటరీ రవిశంకర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మనోరమాదేవి, పాల్గొన్నారు. 'ఇన్నోవేటివ్ మెడికేటెడ్ స్టిక్కర్'ను తయారుచేసిన టిదుర్గాభవానికి రూ.1500, సహ విద్యార్థి తాడిపట్టి కీర్తికి రూ.1000 కానూరు పి ఎ సి ఎస్ తరఫున శ్రీకాకుళపు నాగేశ్వరరావు, బాబు అందజేశారు. **గూడూరు :** గూడూరులో గౌరిపర్తి రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి జోగి రమేష్ కేక్ కట్ చేశారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటేపల్లి రత్నరావు, తలుపుల వెంకట కష్ణారావు, పర్ణం మహా లక్ష్మయ్య నాయుడు (పెదబాబు) పాల్గొన్నారు. ఆకులమన్నాడు,కంకటావలో యూత్ ఐకాన్ జోగి రాజీవ్ విస్తతంగా పర్యటించారు. **హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యరగొర్ల నగేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నక్కా గాంధీ, ఆవిర్నేని శేషగిరి, జెడ్పీటీసీ కొమరవల్లి గంగా భవాని, సరిపల్లి కమలాకిరణ్, చందు రమాదేవి, షేక్ తానీషా, కోటయ్య, బాలాజీ పాల్గొన్నారు. హనుమాన్‌జంక్షన్‌లో డాక్టర్ దుట్టా రామచంద్రరావు ఆధ్వర్యంలో, పెరికేడులో మాజీ సర్పంచ్ తవ్వా మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. **బంటుమిల్లి :** మండలంలో లక్ష్మీపురంలో సుజ్ఞానం మహేష్ యూత్ ఆధ్వర్యంలో పాలడుగు బాబురావు కొల్లా శేఖర్, బొమ్మిడి నాగార్జున, గొల్ల నవీన్, ఎస్కే ఖాదర్, ఎండి జాకీర్, బి సాయి, ఎస్కే అజార్, పండు, ముక్కు సతీష్ పాల్గొన్నారు. **నాగాయలంక :** మండలంలోని రేమాలవారిపాలెంలో అవనిగడ్డ నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ సింహాద్రి చరణ్, సర్పంచ్ చోడిశెట్టి బుజ్జమ్మ, మాణిక్యాలరావు, చోడిశెట్టి రామాంజనేయులు, రేమాల బాలు, పువ్వల వర ప్రసాద్,వాడపల్లి వెంకట రామయ్య, యర్రంశెట్టి కళ్యాణ్ పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసిపి కార్యాలయం వద్ద కేకును ఎమ్మెల్యే రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, సింహాద్రి వికాస్, నలుకుర్తి పథ్వీరాజు, చింతలపూడి బాలు, సింహాద్రి రామనాథం బాబు, గాజుల జై గోపాల్, గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడి చెరువుగట్టు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.బీసీ సెల్ మండల కన్వీనర్ జాజుల నాగరాజు, వైస్ ఎంపీపీ రజిని, బొల్లవరపు షరాబంది, తుమ్మల కోటేశ్వరరావు, నాలి రఘు, చిన్నారి నాగేశ్వరరావు, వంపుగాని బాలు పాల్గొన్నారు. **చల్లపల్లి :** స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో మహా రక్తదాన శిబిరాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రారంబించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ రాధాకృష్ణ, విజయవాడ న్యూ సీటీ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ మణిదీప్, డాక్టర్ దుర్గాకాంత్ తమ సిబ్బందితో తరలివచ్చి బ్లడ్ యూనిట్లు సేకరించారు. సర్పంచ్‌లు, వివిధ కళాశాలల విద్యార్థులు రక్తదానం చేశారు. పురిటిగడ్డ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కే.విజయరావు, 104 వైద్యులు డాక్టర్ పాండురంగారావు సహకారాన్ని అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ పేరం మధుసూధనరెడ్డి, ట్రెజరర్ ఎండీ.ఏ.కే.జిలాని, ఆకురాతి హరిప్రసాద్ సేవలు అందించారు.సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ బాబు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే మేనల్లుడు రేపల్లె దామోదర్ 36వ సారి రక్తదానం చేశారు. కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, వేమూరి గోవర్ధనరావు, వేమూరి వెంకట్రావ్, భోగాది శేషగిరిరావు, ఇంకొల్లు శేషగిరి, రాజులపాటి కళ్యాణి, చింతలపూడి లక్ష్మీనారాయణ, మోకా బుచ్చిబాబు, తుమ్మల మురళీకష్ణ. యాదవరెడ్డి సత్యన్నారాయణ, మేరుగు ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు, రాజమహేంద్రవరం వారి పరిధిలోని కొత్తగా మంజూరైన మచిలీపట్నం, రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పటల్‌లో మెడికల్ రికార్డ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలు https:// cfw ap.nic.inలో పొందుపర్చామని పేర్కొన్నారు. ధ్రువీకరణ పత్రాలతో జోన్ 2, ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల వారి కార్యాలయంలో ఈ నెల 26న సాయంత్రం ఐదు గంటల లోపు అర్హత కలిగిన అభ్యర్థులు ప్రత్యక్షంగా గాని తపాలా ద్వారా గాని పంపించాల్సిందిగా కోరారు. దరఖాస్తులుప్రాంతీయ వైద్య సంచాలకులు, జోన్ 2 గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రాంగణం, రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లాకు పంపాలని కోరారు.

కష్టపడిన వారికే వైసిపిలో గుర్తింపు : వంశీ


ప్రమాణస్వీకారలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీమోహన్

గన్నవరం : పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బుధవారం గన్నవరం మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మా కోట్లు, రాష్ట్ర గౌడ చైర్మన్ మాధు శివరామకృష్ణ, రాష్ట్ర నాటక డైరెక్టర్ నక్కా.గాంధీ, రాష్ట్ర లీడ్ బ్యాంక్ చైర్మన్ కోనేరు సత్యప్రియ, ఎంపీపీ అనగాని రవి, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనీ కుమారి, వైస్ చైర్మన్ బాల మధురశ్రీ, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజిబెత్ రాణి, ఇతర నాయకులు, ఎఎంసి అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మార్కెట్ యార్డులో వైసీపీ కుటుంబ సభ్యులు మధ్య కేక్ కట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రెండు ప్రభుత్వాల్లో పనిచేసే అవకాశం తనకు వచ్చిందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను దగ్గరగా చూశానన్నారు. గత ప్రభుత్వం ఆదాయం కన్నా కోవిడ్ పరిస్థితులతో నేడు ఆదాయం తగ్గినప్పటికీ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందిస్తున్న వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజలు సంతోషంగా బ్రతికారన్నారు. కరోనా కష్టకాలంలో ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఏపీలో వైద్యం చేయించాలని తనను కోరారని గుర్తు చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని అర్జీలు పెట్టినా సంక్షేమ పథకాలు అందే పరిస్థితి లేదన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబుకి కడుపు మంట తప్పితే ఏమీ లేదన్నారు. తన సమకాలికుడైన రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్ సొంత పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయితే తన కొడుకు లోకేష్ మాత్రం మంగళగిరిలో ఎమ్మెల్యేగా కూడా గెలవకపోవడమే చంద్రబాబు కడుపు మంట అన్నారు. ఆ కడుపు మంటకు ఏ టాబ్లెట్ వేసినా తగ్గే పరిస్థితి ఉండబోదన్నారు. 'ఇదేమి ఖర్మ అనేది కార్యక్రమం టీడీపీకే వర్తిస్తుందన్నారు. చంద్రబాబు ఫొటో పెట్టి రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అని పెడితే బాగుండేదని ఎద్దేవా చేశారు. నిజంగా చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన ఖర్మే అనిపిస్తుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సహృదయంతో అన్ని నియోజకవర్గాల్లో కన్నా ఎక్కువ ఇళ్ల స్థలాలు గన్నవరంలో ఇచ్చారన్నారు.

చెట్లను పరిరక్షించాలి : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

చెట్లను సరిగా పరిరక్షించక పోవటమే కరువు, కాటకాలు, వరదలకు కారణమని డిఎఫ్ఒ రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిడిఇ, బ్రహ్మకుమారిస్, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బందరు శాఖ, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలలో మొక్కలు నాటే


మొక్కలు నాటుతున్న డిఎఫ్ఒ రాజశేఖర్

జగనన్న పచ్చతోరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు రకాలుగా బయోలాజికల్ బ్యాలెన్స్ నిలుపుతాయన్నారు. మానవ జీవితానికి కావాల్సిన ప్రాణ వాయువునిచ్చే చెట్లను పరిరక్షించాలన్నారు. బ్రహ్మకుమారి కవిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచాలని కోరారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. విద్యార్థులు పురవీధుల్లో తిరుగుతూ మొక్కలు నాటే ప్రేరణని, జాగతిని అందరిలో కలిగించారు. పలు రకాల ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి కవిత, రాజయోగ టీచర్ పథ్వి, ఎఫ్ఆర్ఓ షరీఫ్, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు బికేలు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణీకులకు బహుమతులు

ఉయ్యూరు : ఉయ్యూరు ఆర్టీసీ డిపోలో ఎంపిక చేసిన రూట్లలో ప్రవేశపెట్టిన ప్రయాణికులకు బహుమతులు పథకంలో భాంగంగా బుధవారం కుందేరు, తోట్లవల్లూరు రూట్లలో బస్సు ప్రయాణికుల విజేతలను లక్కీడీప్ ద్వారా ఎంపిక చేసి డిపోమేనేజర్ కేఎస్ఆర్కె ప్రసాద్ బహుమతులు అందజేశారు. తోట్లవల్లూరు రూట్లో పీ. కార్తీక్, కె. సుహాసిని, కుందేరు రూట్లో వై.దుర్గారావు డ్రాద్వారా ఎంపికయ్యారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు, యాక్సిస్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ విజయ్ కుమార్, కంట్రోలర్ సుధాకర్ పాల్గొని బహుమతులు అందజేశారు.

నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు

అవనిగడ్డ : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలోని టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి



వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బర్మా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, మెరుగు సోమిరెడ్డి, మెగావత్ గోపి, బచ్చు రఘునాథ్, యలవర్తి చిన్న, పులిగడ్డ నాంచారయ్య, మేడికొండ అనిల్, గాలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పంతగాని సురేష్ గృహ నిర్బంధం

గుడివాడ : దళితులకు అందాల్సిన ఎస్సీ నిధులు, 27 సంక్షేమ పథకాలను నిలుపుదల చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఇంటిని ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పంతగాని సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ పథకాలు పునరుద్ధించాలని కోరుతూ పివిరావు మాలమహానాడు అధ్వర్యంలో తాడేపల్లి సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్‌ను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

గౌరవ వేతనాల ఎంపిటిసిల ఎదురుచూపు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు ఏడాదిగా గౌరవ వేతనం రావటం లేదు. ప్రభుత్వం ఉద్యోగులకే జీతాలు ఇవ్వలేకపోతున్న ఈ పరిస్థితిలో వీరిని పట్టిం చుకునేవారే లేరు.. 2021 ఏప్రిల్ 21న ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు జరిగాయి. ఎంపీపీ ఎంపిక అనంతరం 24న పాలకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. తదుపరి విజయం సాధించిన సభ్యులు కొలువుదీరారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే మండల పరిషత్ సమావేశాలకు హాజరవుతు న్నారు. వేతనం ఇప్పటికీ రాలేదు. దాదాపు 20 నెలలు బకాయిలు ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది.ఒకొక్క ఎంపీటీసీకి నెలకు రూ.3000లు చొప్పున గౌరవ వేతనం ప్రభుత్వం ఇస్తుంది.విజయవాడ రూరల్ మండలం లో 40 మంది ఎం పి టీ సి లు, ఒక కోప్షన్ సభ్యుడు ఉన్నారు. వీరికి గాను నెల కు రూ.1.23లక్షలు చొప్పున 20నెలలు కు గాను రూ.24.60 లక్షలు రావాలి.ఉమ్మడి కష్ణాజిల్లాలో 49 మండలాల పరిధిలో 830 మంది సభ్యు లున్నారు. బకాయిలు రావాల్సి ఉంది. ఉమ్మడి కష్ణాజి ల్లాకు ఎన్నుకున్న 830మంది 'పరిషత్ సమావేశాల్లో గౌరవవేతనం కోసం ప్రశ్నిస్తే,నిధులు విడుదల కావాల్సి ఉందని సమాధానం వస్తుంది.. మాకిచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేని స్థితి లో వుందని ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ కేటాయింపు జరిగినా నిధులు విడుదల కావడం లేదు.ఇప్పటికైనా ఎం పి టీ సి లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలనీ, వాటిని వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



వేడుకల్లో జానీ తదితరులు

సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యాన సిఎం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ

గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.జాని పాషా ఆధ్వర్యంలో విజయవాడలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు యస్.కె.సుభాని, పి.మనోహర్, బి.గంటయ్య, ఎం.శశిధర్, టి.సరస్వతి రావు, కె.రాజ్ కిరణ్, మహిళా నాయకులు బి.శ్వేతా, అర్చన, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

'బేతస్థ'లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని 31వ డివిజన్ ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీలోని బేతస్థ ప్రార్ధన మందిరంలో బుధవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో సంఘ కాపరి పి.విద్యాసాగర్ ఆహ్వానం మేరకు సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, 31 డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యం, 5వ టౌన్ సిఐ పాల్గొన్నారు. వారికి సంఘ కాపరి విద్యాసాగర్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బేతస్థ ప్రార్ధన మందిరం సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ విష్ణును సత్కరిస్తున్న సంఘ కాపరి విద్యాసాగర్

ప్రజాశక్తి మోపిదేవి విలేకరి

పాంచజన్యకు పలువురు నివాళి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : ప్రజాశక్తి మోపిదేవి మండల విలేకరి కోసూరు పాంచజన్య భౌతికకాయాన్ని బుధవారం ఆయన స్వగ్రామం కోసూరువారిపాలెంలో పలువురు సందర్శించి నివాళులర్పించారు. ప్రజాశక్తి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల డెస్క్ ఇన్చార్జి, సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.బి.నాథన్, కృష్ణాజిల్లా రికవరీ, సర్క్యులేషన్ ఇన్చార్జి సిహెచ్.కృష్ణప్రసాద్, కృష్ణాజిల్లా ప్రతినిధి డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్ (రాంబాబు), అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటసాల విలేకర్లు కోట యూరి గగారిన్, కుంపటి బాబూరావు, లంకే శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సిపిఎం మోపిదేవి, చల్లపల్లి, మొవ్వ మండలాల కార్యదర్శులు బండి ఆదిశేషు, యద్దనపూడి మధు, శీలం నారాయణరావు, సిఐటియు చల్లపల్లి మండల కార్యదర్శి మహ్మద్ కరీంముల్లా, దివిసీమ పాత్రికేయులు పుట్టి శ్రీనివాసరావు, ఎన్.లీలా బ్రహ్మేంద్ర, పి.రవిశేఖర్, ఇమ్మిడిశెట్టి వెంకట్, గడ్డిపాటి సుధీర్‌బాబు, అడపా సాయిబాబు, పేరం మధుసూదనరెడ్డి, షేక్ ఇజాజ్ అహ్మద్, ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పెనుమాక సద్గుణరావు, ఉప్పాల సుబ్బారావు, కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వైసిపి నాయకులు దుట్టా శివరాజయ్య, ఆది రాంబాబు, టిడిపి నాయకులు కోసూరు గోపి, కాంగ్రెస్ నాయకులు కోసూరు రామాంజనేయులు, జనసేన నాయకులు భోగిరెడ్డిపల్లి సాంబయ్య తదితరులు కూడా నివాళులర్పించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

నున్నలో జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్నలో వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు వర్గీయుల ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ విగ్రహం వద్ద బుధవారం రాత్రి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత నాయకులు మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇటీవలే ఓటు హక్కు పొందిన యువకులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును పాల కేంద్రం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కట్ చేశారు. అనంతరం వైసిపి మాజీ కన్వీనర్ భూముల బాల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నున్న పాల సంఘం అధ్యక్షుడు బొంత శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యుడు పెయ్యల రాజా తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



నవీన్ బాబుపై దాడి హేయం : ఎంఎల్‌సి బచ్చుల

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్నలో టిఎన్‌టియుడి నాయకులు కంతేటి నవీన్ బాబునపై సర్పంచ్ భర్త కె.శ్రీనివాసరావు దాడి చేయడాన్ని ఎంఎల్‌షి బచ్చుల అర్జునుడు ఖండించారు. బుధవారం నున్న వచ్చిన ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు బరితెగించి ప్రవర్తిస్తున్నారని, టిడిపి తరపున పోటీ చేసిన కార్యకర్తలపై భౌతికదాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గన్నవరం నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యం రాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గంపా శ్రీనివాస్ యాదవ్, బోకినాల తిరుపతిరావు, పొలారెడ్డి కేశవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 13,947 మంది విద్యార్థులు, 4,279 మంది ఉపాధ్యాయులకు 24 కోట్లా 18 లక్షల 22 వేల 568 రూపాయల విలువైన ట్యాబ్‌లను అందిస్తున్నారు. కష్ణాజిల్లాలో 12,759 ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారు. విజయవాడలో కలెక్టర్ డిల్లీరావు, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాదివిష్ణువర్ధన్, కౌతవరంలో కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తదితరులు వీటిని విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ అందరికీ సమానమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు యూనిఫారం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, తదితరమైనవి ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు.ట్యాబ్‌ల్లో బైజూస్ కంటెంట్ ఉంటుందని, విద్యార్థులు వాటిని దుర్వినియోగం చేసుకోకుండా కంటెంట్‌ను మాత్రమే వాడాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము మాట్లాడుతూ ఒక్కో విద్యార్థికి రూ.15 వేల విలువైన ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. మరో రూ.15 వేల విలువైన పాఠ్యాంశానికి సబంధించి కంటెంట్ అందులో పొందిపరిచి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజారెడ్డి, డిఇవో సివి రేణుక, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెరున్నీసా సుల్తానా, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, సమగ్ర శిక్ష అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో దారపు శ్రీనివాసరావు, తహశీల్దారు రెహమాన్, ఎంఇఒ కెటివి.సుబ్రమణ్యం, కౌతవరం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బీవిఎన్ఎల్ పద్మావతి, ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీటీసీ దుర్గ, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, బాడిగ భాస్కరరావు, మహమ్మద్ సిద్ధిక్ పాల్గొన్నారు.



ట్యాబ్‌ల పంపిణీలో మహమ్మద్ సిద్ధిక్

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - భవానీపురం

పశ్చిమ నియోజకవర్గంలోని కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి ఊర్మిళానగర్ విద్యుత్తు లైన్లు మరమ్మత్తుల కారణంగా 22వ తేదీ గురువారం ఉదయం 8.00 గం.ల నుండి 10 గంటల వరకు ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్, నులకపేట, జోజినగర్, చర్చ్ సెంటర్, పోలేరమ్మ గుడి పరిసర ప్రాంతం మరియు సీతారెడ్డి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ మంగళవార ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్ర కమిటీలో ఎన్‌టిఆర్ జిల్లా నేతలకు స్థానం

ప్రజాశక్తి-విజయవాడ: అనంతపురంలో రెండు రోజుల పాటు (మంగళ, బుధ) జరిగిన ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలో విజయవాడ నగర యూనియన్ అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్‌ను రాష్ట్ర కోశాధికారిగా ఎన్నుకున్నారు. అలాగే విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి అయిన ఎం డేవిడ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుంచి రాష్ట్ర కమిటీలోకి ఐదుగురికి స్థానం కల్పించారు. రాష్ట్ర కమిటీకి విజయవాడ సిటీ నుంచి ధనకొండ వెంకటేశ్వరరావు, టి తిరుపతమ్మ, జె విజయలక్ష్మీ, పి మాణిక్యం (నందిగామ), యలకమ్మ (జగ్గయ్యపేట) ఎన్నికయ్యారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారంనాడు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అతిథులు హాజరై సందేశాలు ఇచ్చారు. కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్మాయిల్ బేగ్ పేట గ్రామంలోని హోసన్నా గాస్పెల్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం సెమీ



ఘంటసాలలో

క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయవాడకు చెందిన హోసన్నా గాస్పెల్ సెంటర్ దైవ సేవకులు ప్రభు కాంత్ పాల్గొని క్రీస్తు జననం గురించి బోధించారు. ముఖ్య అతిథులుగా మాదివాడ వెంకట కష్ణారావు (క్రిస్టియన్) పాల్గొని కోడూరు మండలంలోని దైవ సేవకులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఆత్మీయ అతిథులుగా హైదరాబాదుకు చెందిన లింగం రవి నాంచారయ్య (మందపాకల గ్రామం) వారి మిత్రబృందం కలిసి వితంతువులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి విశ్వాసులకు ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కోట ఏసుదాసు, పాస్టర్ కోట ప్రసాద్, పాస్టర్ లాబాను, కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ నాయకులు ఆవులు బసవయ్య, వివిధ రాజకీయ పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు. గన్నవరం : మండలంలోని కొండ పావులూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఫాదర్ రాజు సందేశం ఇచ్చారు. 2023 క్యాలెండర్‌ను అతిథులు ఆవిష్కరించారు. పాదర్ సెల్వరాజు, మాజీ సర్పంచ్ సరోజిని, ఎంపీటీసీ



కోడూరులో

కె.రాజు, డి.జెనేష్ మాస్టర్, పి.అనందయ్య మాస్టర్, ఎం.కోటయ్య మాస్టర్, జె.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల** : ఘంటసాల



గుడ్లవల్లేరులో

గ్రామపంచాయతీ పరిధిలోని దిరిశం వాని దళితవాడలో సెమీ క్రిస్మస్, సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అమ్మానాన్న ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ముఖ్యఅతిథిగా హాజరై సందేశం ఇచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేక్ ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుతో కలసి ఆయన కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, టిడ్కో డైరెక్టర్ చిన్నారి, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకష్ణ, వైసీపీ మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాడెం నాగరాజు, వైసీపీ నాయకులు వేమూరి ప్రవీణ్, పాలా సోమేశ్వరరావు, దిరిశం పిచ్చేశ్వరావు, కుంపటి శరత్ బాబు, తాడికొండ సాయి తేజ, చికినం బాలాజీ, పీఏసీఎస్ చైర్ పర్సన్లు గల్లా గిరీష్, తాతినేని వెంకట కష్ణారావు, సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు సింగశెట్టి ఆదినారాయణ ఏర్పాటుచేసిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు సంస్కతి కార్యక్రమాలు నిర్వహించి ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. పాస్టర్ శేఖర్ బాబు జీసస్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం సెమి క్రిస్మస్ కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అకర్షిస్తున్న క్రీస్మస్ స్టార్

గుడివాడ : క్రిస్మస్‌ను పురస్కరించికున్ని అనేక చోట్ల క్రిస్మస్ స్టార్స్‌ను ఏర్పాటు చేయడం అనవాయితీగా జరుగుతోంది. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్‌సియం) చర్చి విచారణ గురువు, సహాయ గురువులు ఫాదర్లు గుజ్జుల మైఖేల్, రవికాంత్‌ల అధ్వర్యంలో చర్చి యూత్ ఏర్పాటు చేశారు.

టిట్కో గృహాల పంపిణీ ఎప్పుడో ? : రావి

ప్రజాశక్తి-గుడివాడ

టిడ్కో గృహాలు ఈనెల 21న పంపిణీ చేస్తామని మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ప్రకటించినా ఎందుకు ఇవ్వలేకపోయారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ప్రశ్నించారు. బుధవారం స్థానిక నైజాంపేటలో 'ఇదేం ఖర్మ మన గుడివాడ'కు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ప్రభుత్వంపై వ్యతిరేకతను రావికి తెలిపారు.



ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులు పోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎప్పుడూ బూతులు తిట్టే కొడాలి నాని జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజున గుడివాడలో టిట్కో గృహాలు ఇస్తామని నేడు వాటి విషయం మాట్లాడటం లేదన్నారు. నాని డబ్బు సంపాదించాననే అహంకారంతో ఉన్నారన్నారు. ఓటుకు రూ.5000 నుంచి రూ.10వేలు వరకూ ఇచ్చి గుడివాడ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ జబీన్, షేక్ జానీ షరీఫ్, రబ్బనీ, పోలాసి ఉమా, ముళ్ళపూడి రమేష్, కోలవెన్ను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం చినకరగ్రహారం గ్రామానికి చెందిన వన్నెంరెడ్డి పాండురంగారావు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.ఆరోగ్యం సరిగా ఉండకపోవడం చేత వైద్యులను సంప్రదించారు. వైద్యులు గొంతు క్యాన్సర్ గా నిర్ధారణ చేశారు.



క్యాన్సర్ బాధితుడికి చెక్కును అందజేస్తున్న జనసేన బందరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ

మంగళగిరి ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాండురంగారావును ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామ్, మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణలు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. ఆస్ట్రేలియా ఎన్నారై, ఐటి టీం సమీకరించిన నగదుకు జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ రూ.20వేలు, బండి రామకృష్ణ రూ.20వేలు కలిపి మొత్తం రూ.1.50వేల చెక్కును క్యాన్సర్ భారిన పడిన జనసైనికుడైన పాండురంగారావుకు అందజేసి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పాండురంగారావుతోపాటు వారి కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గద్దం రాజు, వివేక్, విన్నకోట శ్రీకాంత్, తోట రాజేష్, వేముల చక్రి, మైకేల్, మణికంఠ, యశ్వంత్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోస్తా మురళికి సత్కారం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఇనిస్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్, విజయవాడ బ్రాంచ్ చైర్మన్ కోస్తా మురళీకు మచిలీపట్నంలో బుధవారం చిరు సత్కారం లభించింది. కౌన్సిల్ ఆఫ్ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ వాల్యూయర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో 2021-22 గాను ఇన్సిస్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్ (బ్యాంకు



వాల్యూయర్స్ అసోసియేషన్) విజయవాడ బ్రాంచ్ మోస్ట్ ఎమర్జింగ్ అవార్డు దక్కించుకుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ వాల్యూయర్స్ ఢిల్లీ రిజిస్ట్రార్ అరుణ కుమార్ సక్సేనా చేతుల మీదుగా చైర్మన్ పి. మురళీ కృష్ణ అవార్డు అందుకున్నారు. దీనిని పురస్కరించుకుని మచిలీపట్టణానికి చెందిన ఇంజనీర్లు, సర్వేయర్లు, ప్లానింగ్ ఆఫీసర్లు ఘనంగా సత్కరించారు. అనంతరం ముడా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 30, 40, 60, 100 అడుగుల రోడ్లు, డివియేషన్, రోడ్డు ఎంక్వైరీపై చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ బొర్రా నాగ భవాని, బొర్రా విఠల్, జి ఐ ఎస్ ఎక్స్పర్ట్ ప్రసాద్, సపోర్ట్ ఇంజనీర్ పి నరేష్, సపోర్ట్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన కేసులో కలెక్టర్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ పనిచేసిన బి.తిరుమలరావును విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

పేదల భూములు పెద్దలకు కట్టబెట్టే యత్నాలు : సిపిఎం

ప్రజాశక్తి - గుడివాడ

చట్టాల మార్పు చేసి పేదల చేతుల్లోని భూములకు పెద్దలకు కట్టబెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం పూనుకుంటోందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు చెందాల్సిన భూములను పెద్దలకు కట్టబెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ సాధించికున్న చట్టాలను నిర్వీర్యం చేయటానికి పూనుకుందన్నారు. నందివాడ మండలంలో 22 (ఎ) క్రింద ఉన్న 1104 ఎకరాలను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించడంతో పెద్దల చేతుల్లోకి ఆ భూములు వెళ్లి పోయే ప్రమాదం పొంచివుందన్నారు. రెవెన్యూ భూములను పెద్దలకు కట్టబెడితే ఊరుకునేది లేదనీ, పోరాడతామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అక్టోబర్ నెలలో నందివాడ మండలంలోని 22 ఏ క్రింద ఉన్న భూములను తొలగిస్తూ ప్రకటన చేశారన్నారు. ఈ విధానంపై రాజకీయ పలుకుబడి ఉన్న పెత్తందారులు ప్రజలకు చెందాల్సిన భూములను లాక్కుని రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం ఉందని ఈ ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. బ్రిటీష్ వారు ప్రజల క్షేమం, ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చటం కోసం ఉచితంగా భూములను అందించారన్నారు. గ్రామాల్లోని రాజకీయ నాయకులు సొసైటీ భూములను ప్రజలకు చెందకుండా పెత్తందారులు ఆక్రమించుకునే పరిస్థితి ఉందన్నారు. మండలంలోని ఇలపర్రు గ్రామంలో 165 ఎకరాలు కోర్టు పెండింగ్లో ఉందన్నారు. భూస్వాములకు ప్రభుత్వం వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రజాసంఘాలను కలుపుకుని ఉద్యమం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజలకు చెందాల్సిన భూములను ప్రజలకు అందేలా చూడాలన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

పెడన : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన సాంసంగ్ ట్యాబులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం పంపిణీచేశారు. పెడన బట్ట జ్ఞాన కోటయ్య హైస్కూల్‌లో జరిగిన సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి జ్ఞానాన్ని సంపాదించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. హైస్కూల్‌లో ఉన్న 167 మంది విద్యార్థి విద్యార్థులకు మంత్రి జోగి రమేష్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ తాహెర సుల్తానా , బందరు డివైఇఒ యువి సుబ్బారావు, మున్సిపల్ చైర్పర్సన్ బి.జ్యోత్న్న రాణి గంగయ్య, ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, ఎంఇఒ బి.మెటిల్డా రాణి, బంటుమిల్లి ఎంఇఒ కెవిఎస్ ప్రసాద్, గోపాల్ రావు, ఎంపిడిఒ పాల్గొన్నారు.



కానూరులో ట్యాబులను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే కె.పి.సారధి

పెనమలూరు : పెనమలూరు మండలం కానూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులను మంగళవారం పంపిణీచేశారు. పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మహమ్మద్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగ మంచు

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలం, పరిసర పరిసర ప్రాంతాల్లో బుధవారం పొగ మంచు కమ్మేసింది. ఉదయం పరిసర ప్రాంతాలు కనిపించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు నడిపే వారు ముందుకు ఏమి వస్తుందో తెలియక నానా ఇబ్బందులు పడ్డారు. రహదారులను పొగ మంచు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కంచికచర్ల ఎఎంసి ఛైర్మన్‌గా మల్లేశ్వరి



ప్రజాశక్తి కంచికచర్ల: కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ (యార్డ్) ఛైర్మన్‌గా వీరులపాడు మండలం అల్లూరు గ్రామానికి చెందిన కోటేరు మల్లేశ్వరి, వైస్ ఛైర్మన్‌గా కంచికచర్లకు చెందిన మాడుగుల శంకరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి కె శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. గతంలో ఛైర్మన్ పదవి బీసి మహిళకు రిజర్వ్ కాగా, ప్రస్తుతం జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా కోటేరు మల్లేశ్వరితో పాటు మరో 19 మంది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ బుధవారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి నియామక ఉత్తర్వులను అందజేశారు.

హౌస్ సర్జన్ అదృశ్యంపై కలకలం

సాయంత్రం తిరిగి హాస్టల్‌కు చేరుకున్న వైనం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని సిద్ధార్థ వైద్య కళాశాల హౌస్ సర్జన్ అదృశ్యమవడం కలకలం రేగింది. సాయంత్రం మరలా తిరిగిరావడంతో పోలీసులతో పాటు.. కళాశాల సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. రింగురోడ్డు వద్ద గల సిద్దార్ద వైద్య కళాశాలలో హౌస్ సర్జన్‌గా చేస్తున్న అమూల్య అదృశ్యమయ్యారు. హైస్ సర్జన్ హాస్టల్ రూమ్‌లోనే సూసైడ్ నోట్ లభ్యమైంది. విద్యార్థి అమూల్య స్వస్థలం తెలంగాణలోని జహీరాబాద్. ఒక సంవత్సరం పాటు హౌస్ సర్జన్ చేయడానికి అమూల్య నగరంలోని సిద్దార్థ వైద్య కళాశాలకు వచ్చారు. అయితే అదృశ్యమయ్యారనే సమచారం హాస్టల్ నిర్వాహకులు కళాశాల ప్రిన్సిపాల్ విఠల్‌రావుకు తెలియచేశారు. ప్రిన్సిపల్ విజయవాడ సెంట్రల్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సాయంత్రం ఆరు గంటలకు వైద్య విద్యార్థి తిరిగి హాస్టల్‌కు చేరుకున్నారు. అయితే ఎక్కడికి వెళ్లిందో తెలియక తొలుత కంగారు పడ్డారు. చివరకు తిరిగి హాస్టల్‌కు రావడంతో సహచర విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నట్లు తెలిసింది.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. 46వ డివిజన్‌లోని 142వ సచివాలయం పరిధిలో 149వ రోజు బుధవారం గడపగడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం జరిగింది. వెలంపల్లి ఆయా ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర, వెన్నం రజినీ తదితరులు పాల్గొన్నారు.

మునుకుళ్లలో పొలంబడి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పొలంబడి నిర్వహించారు. సహయ వ్యవసాయ సంచాలకులు జి. కెనడి మాట్లాడుతూ నారుమడిలో జింక్ లోపం గమనిస్తే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పి చికారీ చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ 25 రోజుల నారు నాటే ముందు కొనలు తుంచి నాటడం వలన ఆకు చివరన ఉండే కాండం తొలుచు పురుగు గుడ్ల సముదాయాన్ని నాశనం చేయవచ్చున్నారు.

సూర్యనారాయణ వర్ధంతి

ప్రజాశక్తి-నందిగామ: పశ్చిమ కృష్ణ విద్యాప్రదాత నందిగామ ప్రాంతంలో మొట్టమొదటి డిగ్రీ కళాశాల స్థాపకులు, మాజీ ఎమ్మెల్యే అడుసుమల్లి సూర్యనారాయణరావు వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. 37వ వర్ధంతిని పురస్కరించుకొని వ్యవస్థాపకులుగా స్థాపించబడిన కాకాని వెంకటరత్న కళాశాల ప్రాంగణంలో ఆయన విగ్రహానికి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఎర్రంరెడ్డి బాబురావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర గుప్తా , ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంప్ ఆంధ్రా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల జాతీయ పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. పతకాల వేటలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఉత్కంఠ పోటీ నెలకొంది. తొలిరోజు నుండి పతకాల వేటలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ దూసుకువెళుతున్నాయి. పతకాల సాధనలో ఆద్యంతం అమ్మాయిలదే ఆధిపత్యం కొనసాగింది. స్వర్ణ పతకాల సాధనలో తెలంగాణ 54 పతకాలు సాధించి ప్రథమ స్థానంలో ఉండగా, 50 స్వర్ణ పతకాలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. అథ్లెటిక్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటారు. ఈవిభాగంలో మొత్తం 114 పతకాలను ఏపీ కైవశం చేసుంది. ఏపీ తరపున అండర్ -14లో 12, బాలుర అండర్ -19లో 43 మొత్తం 55 పతకాలు గెలుచుకోగా, బాలికల అండర్ -14లో ఒక పతకం, బాలికల అండర్ -19లో 58 పతకాలు ఆంధ్రా సొంతమయ్యాయి. ఈజాబితాలో చత్తీస్‌ఘడ్ 78, తెలంగాణ 74 పతకాలు సాధించి తరువాత స్థానాల్లో నిలిచాయి. వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు బంగారు పతకం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో తమిళనాడు జట్టుపై 3-0 పాయింట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది. రెండవ స్థానంలో తమిళనాడు జట్టు నిలవగా, తెలంగాణ జట్టు మూడవ స్థానం సాధించింది. బాక్సింగ్ అండర్ -14 బాలికల విభాగంలో



ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లోథా మహాదేవి , తమిళనాడుకు చెందిన ఎస్. దివ్య దర్శినిపై విజయం సాధించి స్వర్ణ పతకం సాధించింది. 34 కేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె.తులసి , హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వంశికపై విజయం సాధించి స్వర్ణ పతకం సాధించింది.

రెజ్లింగ్‌లో హిందూ హైస్కూల్‌కు పతకాలు



ప్రజాశక్తి-వన్‌టౌన్: పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు రేణిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటకు చెందిన ఎస్.కె.పి.వి.వి హిందూ హైస్కూల్‌కి చెందిన బోయినపల్లి జస్వంత్ అండర్-17 బాలుర 80 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా డి. షణ్ముఖ శ్రీనివాస్ 110 కేజీల ఫ్రీ స్టైల్‌లో రజిత పతకం, బాలికల విభాగంలో గంటా మోనికా 46 కేజీల విభాగంలో రజిత పతకం, 57 కేజీల విభాగంలో షేక్ మదీనాబీ కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కమిటీ అధ్యక్షుడు చిట్టూరి ఆనంద్ ,ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య, పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి మోహనరావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి తోట అజయ్‌కుమార్, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్.ప్రసాద్, ఎస్ లక్ష్మిలను, విద్యార్థులను అభినందించారు.

మున్సిపల్ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ: పట్టణ పరిధిలోని 16వ వార్డు బిసికాలనీలో బుధవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. ప్రతి ఒక్కరు పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరుతూ వార్డులోని ప్రతి వీధిని పరిశీలించారు. వార్డులో జరుగుచున్న చెత్త సేకరణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి పంపిణీ చేసిన మూడు రంగుల బిన్ లను (నీలం,ఆకు పచ్చ, ఎరుపు) వాడుతున్న విధానంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరువేరుగా తమ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. తడి పొడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించి బిన్ లను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంచినీటి సరఫరా గురించి, వీధి లైట్ల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.

ఇష్టపడి చదవితే ఉజ్వల భవిష్యత్తు : శ్రీశాంతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విద్యార్థి దశ నుంచే తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవరచుకోవాలని లయన్స్ క్లబ్ (డిస్ట్రిక్ట్ 316డీ) జిల్లా గవర్నర్ డి.శ్రీశాంతి చెప్పారు. స్థానిక రెడ్ సర్కిల్‌లోని బిషప్ అజరయ్య స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత, అమరావతి యోగా అండ్ ఎరోబిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. శ్రీశాంతి మాట్లాడుతూ విద్యార్థులు తరగతిలో చెప్పే విషయాలను ఆసక్తిగా వినాలని, ఇంటికి వెళ్లిన తర్వాత ఇష్టపడి చదవాలన్నారు. ఇష్టంగా చదివినప్పుడే మనస్సులో గుర్తిండి పరీక్షల్లో చక్కగా రాసి మంచి మార్కులు పొందుతారని చెప్పారు. తాను కూడా ఇదే స్కూల్‌లో చదివానని శ్రీశాంతి చెప్పారు. లయన్స్ క్లబ్ జూబ్లీ హరిత ప్రెసిడెంట్ బొజ్జ రవీంద్ర మాట్లాడుతూ క్లబ్ తరుపున విద్యార్థులకు పుస్తకాలను అందచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏ.ఐ.జయశ్రీ, లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్టినేటర్ వీవీఎస్ ఆంజనేయులు, అమరావతి యోగా అండ్ ఎరోబిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్‌కుమార్ పాల్గొన్నారు. పారుపల్లి మౌనిక, రాజు, శృతి చేసిన రిథమిక్ యోగా, డ్యాన్స్ అందరిని ఆకట్టుకుంది.



'మనోబంధు'ను అభినందించిన గవర్నర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: మతిస్థిమితము కోల్పోయి ఇల్లు లేక దేశంలోని పలు ప్రాంతాల నుండి వచ్చి వీధుల్లో అనాథలుగా తిరుగుతున్న మానసిక రోగులను చేరదీసి వారికి వైద్య చికిత్స అందించి స్వస్థత చేకూరిన తరువాత వారి స్వస్థలానికి తిరిగి చేరవేస్తున్న మనోబంధు సంస్థను గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అభినందించారని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన మనోబందు ట్రస్టీలు రామకృష్ణంరాజు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డిలను గవర్నర్ అభినందించినట్లు తెలిపారు. గత సంవత్సరం కాలం నుండి ఇంతవరకు 150 మంది వీధుల్లో తిరుగుతున్న మానసిక రోగులకు మనోబంధు ద్వారా చేరదీసి, వారికి విశాఖపట్నం ప్రభుత్వ మెంటల్ హాస్పటల్‌లో చేర్పించినట్లు తెలిపారు. వారిలో 55 మందిని తిరిగి వారి స్వస్థలాలకు మనోబంధు ద్వారా , అలాగే ముంబాయిలోని శ్రద్ధా ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు చేర్చడం జరిగిందని గవర్నకు తెలియచేసినట్లు తెలిపారు. వీరిలో ఒకరిని 15 సంవత్సరాలు తరువాత తిరిగి వారి సొంత ఇంటికి చేర్చామని తెలిపారు. గవర్నర్ ఆధ్వర్యంలో నిర్వహించే రెడ్‌క్రాస్ సంస్థ తరపున తగిన సహాయ సహకారాలు అందచేయాలని కోరామని తెలిపారు.



నేడు ఉచిత దంత పరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: 50 సంవత్సరాలు పైబడినవారందరికీ రోటరీ మిడ్‌టౌన్ సౌజన్యంతో ప్రతి గురువారం బిఆర్‌టిఎస్ రోడ్లోని స్వర స రీపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రిలోఉచిత దంత పరీక్షల సౌకర్యం కల్పిస్తున్నట్లు రోటరీ మిడ్‌టౌన్ అధ్యక్షులు మాగంటి కృష్ణప్రభు పేర్కొన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో దంతాల పట్ల తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వర సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ జి.అవినాష్, హాస్పిటల్ సిఈవో డాక్టర్ వి.వెంకట్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి.కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. వైద్యశిబిరానికి సంబంధించిన వివరాలకు 83414 43577, 95318 27999 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు అరుణకుమారి

ప్రజాశక్తి-చందర్లపాడు: 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్టిక్ త్రోబాల్ అండర్-17 బాలికల విభాగంలో కడప జిల్లా కమలాపురంలో జరిగిన ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపేటకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు రామిశెట్టి వెంకటశ్రావణి, ఆదిపూడి అరుణకుమారి కృష్ణాజిల్లా జట్టు తరుపున పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఆదిపూడి అరుణకుమారిని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుణకుమారిని గ్రామ సర్పంచ్ చావల రవిబాబు, గ్రామ పెద్దలు కందుల నాగేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఏడుకొండలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు అభినందించారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటసుబ్బయ్య, శాస్త్రవేత్తలు డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి, డాక్టర్ కె లక్ష్మీ కళ లు మండలంలోని బలుసుపాడు, బండి పాలెం, నందిగామ మండలంలో చెరుకుకొమ్ముపాలెం, తక్కలపాడు, లింగాలపాడు గ్రామాల్లో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా పత్తి మిరప పసుపు టమాట పంటలను పరిశీలించారు. పసుపులో పొటాషియం దాతు లోపమును, మిరపలో నల్లతామర పురుగును గమనించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.